## పార్లమెంటరీ ఆర్థిక కమిటీ సభ్యులుగా ఎంపీ నామ నాగేశ్వరరావు నియామకం

నామ నియామకం పట్ల హర్షం - అభినందనలు



2 లో

keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
ఆదివారం 24, సెప్టెంబర్, 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## డాక్టర్ కావ్య చంద్‌కు..

# విజనరీ లీడర్ అవార్డు

జాతీయ స్థాయిలో టాప్ టెన్ లో స్థానం

వివిధ రంగాలకు చెందిన వ్యక్తుల విశేష సేవలను పరిశీలించి ఎంపిక

అవార్డు ప్రకటన పట్ల డా.కావ్య హర్షం







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కావ్య చంద్ యాలమూడి కి ప్రతిష్ఠాత్మకమైన 2023 విజనరీ లీడర్ అవార్డుకు ఎంపికయ్యారు. న్యూఢిల్లీకి చెందిన ఇన్ సైట్స్ సక్సెస్ మ్యాగజిన్ సంస్థ జాతీయ స్థాయిలో ఒక లక్ష మంది వివిధ రంగాలకు చెందిన వ్యక్తుల విశేష సేవలను పరిశీలించి ఎంపిక చేసిన వారిలో తనకు టాప్ టెన్ లో చోటుదక్కిందని డా.కావ్య మీడియా కు తెలిపారు. జాతీయ స్థాయిలో ఎంపికచేసిన 35 మందిలో వైద్య రంగంలో తనకు మొదటి పదిమందిలో స్థానం లభించడం పట్ల తన హర్షం వ్యక్తం చేశారు.

2 లో



3 లో

## గద్దర్, జహీర్ స్మారక స్ఫూర్తి సదస్సుకు

# వేలాదిగా తరలి రావాలి

సదస్సు వేదికగా అమరుల ఆశయాల సాధనకు ప్రతినభూనుదాం

ప్రజా ఉద్యమాలకు సదస్సును ప్రేరణగా నిలుపుతాం

విలేకర్ల సమావేశంలో ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు



2 లో

## ఓటమి భయంతోనే సీఎం కేసీఆర్ సింగరేణి ఎన్నికలు..

# నిర్వహించట్లేదు

బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్, హుజూరాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్

# డాక్టర్ కావ్య చంద్‌కు విజనరీ లీడర్ అవార్డు

**(మొదటి పేజీ తరువాయి)**



ప్రధానంగా వ్యాపారం, సినిమా రంగం, పరిశ్రమలు, వైద్యారోగ్య రంగాలకు సంబంధించి వివిధ వ్యక్తులకు విజనరీ లీడర్ అవార్డును ప్రధానం చేసేందుకు ఇన్ సైట్స్ సక్సెస్ మ్యాగజిన్ సంస్థ కృషి చేస్తుంది. ఈ క్రమంలోనే ఖమ్మంలో ఎండో క్రైనాలజీ, దయాబెటాలజికి సంబంధించి డాక్టర్ కావ్య చంద్ ఆధునిక వైద్య పోకడలను అనుసరిస్తూ వారి హాస్పిటల్ లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ ద్వారా సరికొత్త వైద్యానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో విజనరీ లీడర్ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు డాక్టర్ కావ్య చంద్ మీడియాకు వివరాలు తెలియజేశారు. తనను జాతీయస్థాయిలో పురస్కారానికి ఎంపిక చేసినందుకు ఆయా సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా గతంలోనూ డాక్టర్ కావ్యకు పలు పురస్కారాలు అవార్డులు లభించడం విశేషం అందులో ప్రధానంగా ఎఫ్ఎస్ఐఏ సొసైటీ ఆఫ్ ఇండియా అనే సంస్థ రియల్ సూపర్ హీరో అవార్డుతో డాక్టర్ కావ్యాను సత్కరించారు. 2021లో భారతీయ నారీ అవార్డు ను ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డాక్టర్ కావ్య కు ప్రధానం చేశారు. భారతదేశంలో టాప్ వందమంది మహిళలకు ఇచ్చే విమెన్ ఐకాన్ 2021 అవార్డును డాక్టర్ కావ్య కు అందజేశారు. దీంతోపాటు ఇండియన్ ఉమెన్ హిస్టరీ మ్యూజియం హానరరీ మెంబర్ గా 2021 లో ఎంపికయ్యారు. దీంతోపాటు అమెరికన్ జర్నల్ ఆఫ్ ఇంటర్నేషనల్ మెడిసిన్ కు



ఎడుటోరియల్ బోర్డు మెంబర్ గా, ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఎండోక్రైనాలజీ దయాబెటాలజీ లోనూ డా.కావ్య తన రచనలు చేశారు. సందర్భంగా కావ్య హాస్పిటల్స్ చైర్మన్ రవీందర్ యలమూడి, ప్రసూన పారుపల్లి మరియు సిబ్బంధి హర్షం వ్యక్తం చేశారు.

# గ్రూప్ - 1అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



గ్రూప్-1 పరీక్షల రద్దు నేపద్యంలో అభ్యర్థులు అధైర్య పడకుండా ఉండాలని వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ తెలంగాణ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధైర్యం చెప్పారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, కొంతమంది అధికారులు, ప్రజాప్రతినిధుల ధనదాహం కారణంగా నిరుద్యోగ యువత గోస పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ 2022లో ఇచ్చిన 91వేల ఉద్యోగాల భర్తీ హామీ సంవత్సరం దాటినా అమలుకాలేదని విమర్శించారు. ఎట్టకేలకు గ్రూప్-1 పరీక్షలు పెట్టగా సుమారు 3లక్షల 80వేల మంది అభ్యర్థులు హాజరైతే బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అవి రద్దు కావడం జరిగిందన్నారు. లక్షలు వెచ్చించి కోచింగ్ లు తీసుకుని పరీక్షలు రాసిన అభ్యర్థుల జీవితాలు రోడ్డున పడే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరించిందని ఆరోపించారు. యువతీ, యువకులు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని మీ అందరి దీవెనలతో అధికారం చేపట్టబోయే కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల ఉద్యోగాలను ఏడాది కాలంలోనే భర్తీ చేస్తుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులను పంపిణీ చేసిన టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి డా మద్ది శ్రీనివాస్ రెడ్డి

## పార్లమెంటరీ ఆర్థిక కమిటీ సభ్యులుగా ఎంపీ నామ నాగేశ్వరరావు నియామకం

**నామ నియామకం పట్ల హర్షం - అభినందనలు**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



పార్లమెంటరీ ఆర్థిక కమిటీ సభ్యులుగా బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నియమితుల య్యారు. ఈ మేరకు లోక్ సభ సెక్రటేరియట్ ఉత్తర్వులు జారీ చేసింది. 2023 -2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ నియామకం జరిగినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పలు ఆర్థిక అంశాలపై నామ ఆర్థిక కమిటీకి ఇచ్చే విలువైన సూచనలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని ఆదేశాల్లో తెలిపారు. లోక్ సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది ప్రాతినిధ్యం ఉన్న ఈ ఆర్థిక కమిటీలో ఎంపీ నామ నాగేశ్వరరావు సేవలు ఎంతో కీలకంగా ఉంటాయి. నామ నియామకం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా కు చెందిన పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, శ్రేయోభి లాషులు హర్షం వ్యక్తం చేసి, నామ నాగేశ్వరరావును ఆశీర్వదించి, అభినందించారు.

# ఓటమి భయంతోనే సీఎం కేసీఆర్ సింగరేణి ఎన్నికలు నిర్వహించట్లేదు

శామ్, సెప్టెంబరు23(కెరటం ప్రతినిధి)

ఓటమి భయం తోటే సింగరేణిలో కార్మిక ఎన్నికలు నిర్వహించట్లేదని, బిజెపి హుజురాబాద్ శాసనసభ్యులు తెలంగాణ ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ అన్నారు. ఈరోజు చుంచుపల్లి లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవి రంగా కిరణ్ నివాసంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పై, నిరంకుశ పాలనపై నిప్పులు చెరిగారు. తెలంగాణ లో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కెసిఆర్ ప్రభుత్వం పతనం తప్పదని ప్రజలు కేసీఆర్ ప్రభుత్వా న్ని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారని ఈటెల రాజేందర్ అన్నారు. సింగరేణి సంస్థ లో రాష్ట్ర వాటా 51 శాతం కలిగి ఉండి కీలక నిర్ణయాలన్నీ రాష్ట్ర ప్రభుత్వమే తీసుకుంటుందని అయినప్పటికీ కార్మికుల పట్ల సంస్థ అభివృద్ధి పట్ల కెసిఆర్ కు చిత్తశుద్ధి లేకుండా పోయిందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గత ప్రభుత్వాలు తెలంగాణలో ఓపెన్ కాస్ట పేరుతో బొందల గడ్డ గా తయారు చేసిందని అన్న కెసిఆర్ ఈరోజు 12 ఓపెన్ కాస్ట నుండి 20 ఓపెన్ కాస్టకు పెంచింది ఆయన కా దా అని ప్రశ్నించారు. సింగరేణిలో కేవలం మట్టి తీసే పని మాత్రమే ప్రైవేటు వ్యక్తులు చేస్తారన్న కెసిఆర్ నేడు ఏం జరుగుతుందో సింగరేణి కార్మికులు ఆలోచన చేయాలన్నారు. సింగరేణి జనీణ ఎవరైనా మూడు లేదా నాలుగు సంవత్సరాలు పదవి కాలం ఉంటుందని, కానీ ఏకంగా తొమ్మిది సంవత్సరాలుగా ఒకే ఒక్క సీఎండీని కొనసాగించడం అంటే కెసిఆర్ అహంకారానికి ఇదో నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి బి.ఎం. ఎస్ నాయకులు మాధవ నాయక్ , బిజెపి జిల్లా ఇంచా ర్జ్ రుక్మారావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వర రావు గౌడ్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు ,నాళ్ళ సుందర్ పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద ఆర్థిక సాయం



**కాంగ్రెస్ పార్టీ నుంచి పాలేరు అభ్యర్థి గా తన పేరు అధిష్ఠానం వద్ద పరిశీలనలో ఉందని ఆశాభావం**

వనం నాగయ్య, కెరటం న్యూస్

పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలంలోని దుబ్బ తండా, ఎర్రగడ్డ తండా, కొత్తూరు గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు మట్టే గురువయ్య అధ్యక్షతన పర్యటించి, హైదరాబాద్ విజయభేరి సభలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రకటించిన , కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డులను టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఛార్జ్ షీట్ కమిటీ సభ్యులు , ప్రముఖ న్యాయవాది డా మద్ది శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గం నుంచి తన పేరు పరిశీలించినప్పటికీ, చివరి దశలో టికెట్ ఇవ్వకపోయినా పార్టీకి కట్టుబడి పనిచేశానని, ఈసారి తన పేరు పాలేరు నియోజకవర్గం నుంచి పరిశీలనలో ఉందని, తనకు ఈసారి అధిష్ఠానం టికెట్ ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మట్టే గురవయ్య , మండల నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, కొత్తూరు గ్రామ ప్రెసిడెంట్ లోడిగా వెంకటరమణ యాదవ్ , ఎర్రగడ్డ తండా ఉపసర్పంచ్ కొడవత్ సుమన్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ కొడావత్ కేస్య, జిల్లా కార్యదర్శి భానోత్ హరినాథ్ నాయక్, కొడావత్ సేవ, లోడిగా నీలకంఠం, యంకటి ఉపేందర్ రెడ్డి, లోడిగ నరేందర్ యాదవ్, వీరేందర్ యాదవ్, బజ్జూరి సైది రెడ్డి, బానోతు మంగ్య , భూక్యా మంగ్యా , భూక్యా చిన్ని, బానోతు శ్రీరాములు, బానోత్ రవి, బానోతు సీతారాములు, పానుగోతు రంగ, పానుగోతురంగా, బొడ శ్రీకాంత్, జార్పుల ప్రసాద్, బానోత్ వినోద్, బానోత్ రెడ్యా, భానోత్ మంగు నాయక్ పాల్గొన్నారు.

# మహాధర్నాను జయప్రదం చేయండి

**ఖమ్మంలో మహాధర్నా గోడ పత్రికలు ఆవిష్కరించిన ఆర్టీసీ జెఎసి నేతలు**

**"మంగళవారం ఉంటే డ్యూటీలో లేకుంటే ఇందిరాపార్కు మహాధర్నాలో ఉండాలి"**

**ఐజెఏసీ రీజియన్ నేతలు పాటి,పిట్టల పిలుపు**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద మంగళవారం జరగనున్న ఆర్టీసీ ఉద్యోగుల మహాధర్నా జయప్రదం చేయాలని కోరుతూ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసి) పిలుపుమేరకు ఖమ్మం డిపో జేఏసీ నాయకులు బేతంపూడి బుచ్చిబాబు,తోకల బాబు ల ఆధ్వర్యంలో మహాధర్నా ప్రచార గోడ పత్రిక లను ఖమ్మం రీజియన్ జేఏసీ చైర్మన్ పాటి అప్పారావు, కన్వీనర్ పిట్టల సుధాకర్ లు ఆవిష్కరించారు. శనివారం ఉదయం ఖమ్మం డిపో వద్ద గోడ పత్రికలు ఆవిష్కరించిన అనంతరం పాటి అప్పారావు,పిట్టల సుధాకర్ లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జరిగే మహాధర్నా ను ఆర్టీసీ ఉద్యోగులు జయప్రదం చేయాలని మంగళవారం రోజు ఉంటే డ్యూటీలో లేకుంటే ఇందిరాపార్కు మహాధర్నాలో ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేసే దానికంటే ముందు 2017, 2021 రెండు వేతన సవరణ ల సమస్యను పరిష్కారం చేయాలని,ఇప్పటివరకు రావలసిన రెండు డి.ఎ లతో పాటు తొమ్మిది డి.ఎ ల ఎరియర్స్ ను చెల్లించాలని, 2013 వేతన సవరణకు సంబంధించిన 50 శాతం బాండ్ల డబ్బులను వెంటనే చెల్లించాలని,సస్పెండ్ మరియూ రిమూవల్ అయిన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,చనిపోయిన, మెడికల్ అన్ ఫిట్ అయిన



ఉద్యోగుల పిల్లలకు ఉద్యోగాలు వెంటనే రెగ్యులర్ ప్రాతిపదిక కల్పించాలని డిమాండ్ చేశారు. సంపూర్ణ ఉద్యోగ భద్రత తో పాటు టిక్కెట్ తీసుకునే బాధ్యత ప్రయాణికుడిదే చేయాలని,ఇప్పటివరకు రిటైర్ కాబడిన కార్మికులకు చెల్లించాల్సిన సెటిల్మెంట్స్ డబ్బులు అన్ని వెంటనే చెల్లించాలని,ఎస్ ఆర్ బి ఎస్, ఎస్ బి టి,పి ఎఫ్,సి సి ఎస్ తదితర సంస్థలకు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని తెలియజేశారు.ఈ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 26 న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమము ను జయప్రదం చేయాలని కోరారు.యావత్ ఆర్టీసీ కార్మిక వర్గం మొత్తం ఉంటే డ్యూటీలో ఉండాలి!లేదంటే హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాలో ఉండాలని! పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజియన్ జేఏసీ నాయకులు పిల్లి రమేష్, తోకల బాబు,బొల్లికొండ వెంకన్న,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు రాయపాటి వీరభద్రం,ఆర్.ఎస్. నారాయణ,ఖమ్మం డిపో జేఏసీ చైర్మన్,కన్వీనర్లు బేతంపూడి బుచ్చిబాబు,గుండు మాధవరావు,నాయకులు పగిళ్లపల్లి నర్సింహారావు,హెచ్చు బసవయ్య,బి.ఎన్.రావు, ప్రసాద్,యాదగిరి,లక్ష్మణ్, ఆదిలక్ష్మి,బి.వి.రెడ్డి, గుగ్గిళ్ళ రోశయ్య,పాషా,ఎమ్మెస్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్..

# బకాయిలు చెల్లించాలి

## -జె.పద్మ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి



శామ్, సెప్టెంబరు23(కెరటం ప్రతినిధి)

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని కోరుతూ ఒక్క రోజు ఫీజు దీక్ష కార్యక్రమం చేపట్టారు. దీక్షను సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పద్మ ప్రారంభించి,ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన 5,177 కోట్ల రూపాయలు స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్నాయనీ, 2022-23 విద్యా సంవత్సరం ఒక్క రూపాయి కూడా చెల్లించలేదనీ,సుమారుగా 15 లక్షల మంది విద్యార్థుల చదువులపై ఈ సమస్య తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. సకాలంలో ఫీజు రీయింబర్స్మెంట్ రాక విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కువ వడ్డీరేట్లు తో రుణాలు తెచ్చి పిల్లలను చదివించాల్సిన పరిస్థితి దాపురించిందనీ, ఇంజినీరింగ్, మెడిసిన్, డిగ్రీ, ఫార్మసీ, లా, ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు ప్రైవేటు కళాశాలల్లో తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారనీ, కోర్సు పూర్తయినా రీయింబర్స్మెంట్ రాకపోవడంతో ప్రైవేటు యాజమాన్యాలు ట్యూషన్ ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్ ఇస్తామని తెగేసి చెప్తున్నారనీ, ఆర్థికంగా దిగజారినవారు ఒత్తిడులను భరించలేక తనువు చాలించిన సందర్భాలూ ఉన్నాయన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ తగు సమయంలో చెల్లించక రాష్ట్రంలో వేలాది మంది విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపేస్తున్నారనీ, హైకోర్టు కూడా



విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ విద్యా సంవత్సరంలో 3 దఫాలుగా చెల్లించాలని గతంలో చెప్పిందనీ, అయినా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్ ఫండ్స్ కూడా వేరే ఇతర పథకాలకు దారి మళ్ళించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు.

**ఎఫ్ఆర్సీ కమిటీ పెంచిన కోర్సు ఫీజులకు తగ్గట్టుగా రీయింబర్స్మెంట్ పెంచాలి.**

**-బుర్ర వీరభద్రం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**

రాష్ట్రంలో వేరు వేరు కోర్సులకు ఫీజు రెగ్యులేటరీ కమిటీ ఫీజులు పెంచినా ప్రభుత్వం ఇచ్చే రీయింబర్స్మెంట్ మాత్రం పెరగడం లేదనీ. పెరిగిన కోర్సు ఫీజు లతో పోల్చితే రీయింబర్స్మెంట్ ఇచ్చేది చాలా తక్కువే అయినా సంవత్సరాల తరబడి వేచి చూడాల్సివస్తుందనీ అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలనీ, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో చాలీచాలని వసతులతో కూడిన జీవితం, మింగుడుపడని పురుగులన్నం విద్యార్థుల రోజువారీ జీవనంలో సర్వసాధారణమై పోయాయనీ. రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన గురుకులాల్లో ఎక్కడా మౌలిక సదుపాయాలు లేవనీ, ఆశ్రమ పాఠశాలలు,కెజిబివిలు,మోడల్ స్కూళ్లను అరకొర వసతులు, ఎటూ సరిపోని మెస్ చార్జీల సమస్యల కారణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థి జీవితంలో చీకట్లు అలుముకుంటున్నాయనీ, చదువులు చాలిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఇటీవల కాలంలోనే పదుల సంఖ్యల్లో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ వంటి సమస్యలు తలెత్తాయనీ వందలాది మంది విద్యార్థులు ఆసుపత్రుల పాలయ్యారనీ, రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా ఇటీవల మెనూ చార్జీలు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందనీ, కానీ ఈ హామీ ప్రకటనలకే పరిమితమయ్యాయని అన్నారు. మెనూ చార్జీలు పెంచడం ద్వారానే ఈ సమస్యలన్నింటికి తగు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు రామ్ చరణ్, భవ్య, సాగర్, శివ, నవీన్, కృష్ణ పాల్గొన్నారు. దీక్షకు సంఘీభావంగా గువ్వల సత్యనారాయణ, పలువురు ప్రజాసంఘాల, విద్యార్థి సంఘాల నాయకులు హాజరై మాట్లాడారు.



# రైతు వేదిక స్థలంపై బిజెపి పట్టణ అధ్యక్షుడి కన్ను

**ఐదో వార్డులో అడ్డగోలుగా ఆక్రమణల పర్వం**

**జీవో నెంబర్ 76 ను అడ్డం పెట్టుకొని ఇంటి స్థలానికి దరఖాస్తు**

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

శామ్: సెప్టెంబర్ 23(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో ప్రభుత్వ రైతువేదిక స్థలాన్ని కాజేసేందుకు బిజెపి పట్టణ అధ్యక్షుడు ప్రయత్నం చేస్తున్నారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు.కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డ్ గంగ హుస్సేన్ బస్తీలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంగా చెప్పబడి రైతు వేదికను నిర్మించిన చోటనే 8 వేల గజాలు స్థలం తమదేనంటూ బిజెపి పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అగర్వాల్,ఆయన కుటుంబ సభ్యులు,అనుచరులు జీవో నెంబర్ 76 ను అడ్డం పెట్టుకొని ఇంటి కోసం దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. 2019లో ఈ తతంగం జరిగిందని,అప్పటి జిల్లా కలెక్టర్ రజత్ కుమార్ షైనీ ఈ స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా గుర్తించి నిర్మాణాలు కూల్చివేశారని తెలిపారు.కొంతమంది మున్సిపల్,రెవెన్యూ అధికారులు అక్రమ సంపాదనకు అలవాటు పడి కలెక్టర్ కూల్చివేసిన ప్రదేశంలో ఇంటి నెంబర్లను రద్దు చేయాల్సి ఉండగా అక్రమార్కులు ఇచ్చే అవినీతి సొమ్మును తీసుకొని అదే ఇంటి నెంబర్లను కొనసాగిస్తూ ఉన్నారని ఆరోపించారు. మళ్లీ అదే స్థలంలో ఈ ఏడాది జూన్ నెలలో జీవో నెంబర్ 76 ను అడ్డం పెట్టుకొని బిజెపి పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ అగర్వాల్ ఆయన భార్య,బంధువులు, అనుచరులు 2820 గజాల ప్రభుత్వ స్థలాన్ని మరోమారు కాజేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారని ఆరోపించారు. జీవో నెంబర్ 76 మొదలైన నుంచి ఇప్పటివరకు కొత్త గూడెం మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల వారీగా ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారనే వివరాలను ఆయా వార్డుల పరిధిలో పొందుపరచాలని డిమాండ్ చేశారు.ఈ జీఓ ని అడ్డం పెట్టుకొని ప్రజా ప్రతినిధులు,ప్రతిపక్ష పార్టీలోని నాయకులు,బడా కాంట్రాక్టర్లు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ స్థలాలను కాజేసేందుకు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. ఒక జాతీయ పార్టీకి పట్టణ అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి స్వయంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ స్థలం అని చెప్పినప్పటికీ 2820 గజాల స్థలానికి దరఖాస్తు చేసుకోవడం హేయమైన చర్య అని అన్నారు.2019లోనే జిల్లా కలెక్టర్ ప్రభుత్వ స్థలం అని ప్రకటించిన తర్వాత 2023 వ సంవత్సరంలో అది ప్రైవేటు వ్యక్తుల స్థలంగా ఎలా మారిందో మున్సిపల్,రెవెన్యూ అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రభుత్వ స్థలాలను అప్పన్నంగా ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చేందుకు జరుగుతున్న ఈ భూదోపిడిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,అసెంబ్లీ చేరికల కమిటీ చైర్మన్ గుడివాడ రాజేందర్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అల్లకొండ శరత్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్, జహీర్ స్మారక స్ఫూర్తి సదస్సుకు వేలాదిగా తరలి రావాలి

**సదస్సు వేదికగా అమరుల ఆశయాల సాధనకు ప్రతినభూనుదాం**

**ప్రజా ఉద్యమాలకు సదస్సును ప్రేరణగా నిలుపుతాం**

**విలేకర్ల సమావేశంలో ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు**

శామ్, సెప్టెంబరు23(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెంలో 24న జరిగే గద్దర్, జహీర్ స్మారక స్ఫూర్తి సదస్సుకు ప్రజలు, ప్రజాస్వామ్య, లౌకిక వాదులు, మేధావులు వేలాదిగా తరలి రావాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు, సదస్సు నిర్వాహకులు కోరారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవం నందు శనివారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. తమ తుది శ్వాసవరకు ఆట, పాట, మాట, రచనలతో ప్రజలను చైతన్యవంతం చేస్తూ తమకు జరుగుతున్న అన్యాయాలలపై, అకృత్యాలపై, దోపిడీ, పీడనలపై ప్రశ్నించే, నిలదీసే తత్వాన్ని నేర్పిన మహోన్నత వ్యక్తులు గద్దర్, జహీర్ అని పేర్కొన్నారు. ఈ సదస్సును వేదికగా చేసుకొని ఏజెన్సీ



ప్రాంతాలకు, కార్మిక, శ్రామిక వర్గాలకు నెలవై వున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజానీకానికి ప్రేరణ కల్పించే లక్ష్యంతో, లౌకిక ఆలోచన వైపు నడిపించేందుకు, సద్ధస్సును వేదికగా చేసుకొని అమరుల ఆశయాల సాధనకు ప్రతినబునెందుకు జిల్లా స్థాయి స్మారక స్ఫూర్తి సదస్సు నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మల్లు భట్టి విక్రమార్క, సిపిఐ జిల్లా కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, వీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొఫెస్సర్ కోదండరాం, న్యూ డెమెక్రసీ రాష్ట్ర నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు, ఆవునూరి మధు, ఆత్మీయ అతిథులుగా ప్రొఫెసర్లు కంచె ఐలయ్య, ఖాసీం, డాక్టర్ వెన్నెల, జయరాజు, అందె శ్రీ, పాశం యాదగిరి తదితరులు పాల్గొంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర, జిల్లా గాయకులు, రచయితలచే కళాకారులచే ఆటా, పాట, మాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు ఎస్ కే సాబీర్ పాషా, అన్నవరపు కనకయ్య, నిర్వహణ కమిటీ కన్వీనర్ జేబీ శౌరి, టిజెఎస్ జిల్లా నాయకులు తాళ్లూరి వెంకటేశ్వర్ రావు, మల్లెల రామనాథం, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు కూసపాటి శ్రీనివాస్, బత్తుల కృష్ణయ్య, కల్లోజి శ్రీనివాస్, సుగుణారావు, రత్న, వై.శ్రీనివాసరెడ్డి, చంద్రగిరి శ్రీనివాస రావు, గడ్డం రాజశేఖర్, కె రత్నకుమారి, వెంకట్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన కాంతిపుంజం



# గీతాంజలి విద్యానికేతన్

- విద్యావేత్తలు టీవీ అప్పారావు, పద్మ సారథ్యంలో తిరుగులేని ప్రస్థానం
- ఇరవై ఏండ్లుగా అత్యుత్తమ ఫలితాలు..
- సైన్స్ ప్రయోగాల్లో జాతీయ స్థాయిలో అవార్డుల పంట
- అంతర్జాతీయ సైన్స్ సదస్సులో సత్తా చూపిన గీతాంజలి విద్యార్థులు
- అమ్మ ఒడి లాంటి యాజమాన్యం నిర్వహణ
- శాస్త్రీయతకు పెద్ద పీట వేస్తూ ప్రత్యేక శైలిలో విద్యాబోధన

వనం నాగయ్య, కెరటం న్యూస్





**‘విజ్ఞానం తోనే వికసించు** జగత్తు.. సశాస్త్రీయంగా నాణ్యమైన చదువే దానికి తొలి మెట్టు.. సరిగ్గా ఈ మాటలే ఆ విద్యాలయం ప్రధాన నినాదం. ఆసియా ఖండంలోనే మొట్టమొదటి నోబెల్ బహుమతి గ్రహీత, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన గీతాంజలిలోని సారాంశం, అందులోని మధురమైన విలువలు ఆ పాఠశాల విలువలకు పునాదులు.. అందుకే ఎక్కడో ఊరి అత్యంత సాధారణ భవనంలో ప్రారంభమైన ఆ విద్యాలయం ప్రస్థానం దేశ నలుమూలలా సగర్వంగా చెప్పుకునే స్థాయికి ఎదిగింది. ఒక పవిత్రమైన ఆశయంతో ప్రారంభించిన పాఠశాల అనతి కాలంలోనే అనేక రికార్డులు, అత్యుత్తమ ఫలితాలు సాధించి దేశానికి బంగారు భవిష్యత్తు కలిగిన విద్యార్థులను అందించింది. అందుకే అందరూ ఆ

5వ పేజీలో..







(4వ పేజీ తరువాయి..)

**విద్యాలయాన్ని అందరూ విజ్ఞాన కాంతి పుంజం అని పిలుచుకుంటారు. క్యాంపెయిన్‌తో పనిలేకుండా విద్యార్థుల తల్లిదండ్రులు ఆ పాఠశాల అడ్రస్ వెతుక్కుంటూ వస్తారంటే అతిశయోక్తి కాదు. మూఢనమ్మకాలను పారద్రోలి, కేవలం సైన్స్‌కే అత్యంత ప్రాధాన్యతనిచ్చేలా విద్యార్థులను ఇంజనీర్లుగా, సైన్స్ ప్రయోగాలకు కేంద్ర బింధువులుగా మార్చిన ఆ పాఠశాల గొప్పతనం ఏంటో తెలుసుకోవాలనుందా.. అయితే ఒక్క సారి కెరటం న్యూస్ దినపత్రిక అందిస్తోన్న ఈ కథనం చదవాల్సిందే..**

## విజ్ఞాన శిఖరం ఆ విద్యాలయం..

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ మేధావి, విద్యావేత్త తాంద్ర వెంకట అప్పారావు(టీవీ అప్పారావు) సారధ్యంలో సరిగ్గా 2003 జూన్ నెలలో పురుడు పోసుకున్న ఈ పాఠశాల పేరు గీతాంజలి విద్యానికేతన్. నాడు స్థానికంగా శ్రీనివాసనగర్‌లోని అత్యంత సాధారణ భవనంలో అకుంఠిత దీక్షతో అహర్నిశలు కష్టపడి విలువలతో కూడిన విద్యను అందించి తమ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించారు. గతంలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా, గణితశాస్త్రంలో పట్టున్న విద్యావేత్తగా పేరున్న టీవీ అప్పారావు, ఆయన సతీమణి టి.పద్మ స్థాపించిన గీతాంజలి విద్యానికేతన్‌ను తొలుత ఆరో తరగతి నుండి పదో తరగతి వరకూ క్లాసులు ప్రారంభించారు. తొలి ఏడాది పదో తరగతిలో కేవలం 11మంది విద్యార్థులు చేరారు. వీరితోనే తాను సాధించాలనుకున్న లక్ష్యానికి గురిపెట్టారు. అప్పటికే దశాబ్దాల పాటు కొనసాగుతున్న పెద్దపెద్ద ప్రయివేటు పాఠశాలల మధ్య అత్యంత సాధారణ భవనంలో ప్రారంభమైన గీతాంజలి తన అసల్కైన ప్రస్థానానికి నాందిపలికింది. ఇంతింత్కై వటుడిరత్కై అన్నట్టుగా మామూలు గదుల్లో ప్రారంభమైన పాఠశాల ప్రస్థానం నేడు పూర్తిస్థాయి వసతులతో కార్పొరేట్ పాఠశాలలను తలదన్నే రీతిలో అధునాతన పద్దతుల్లో తీర్చి దిద్దిన సొంత భవనంలో క్లాసులు నిర్వహిస్తున్నారు. తొలి ఏడాదిలోనే జరిగిన పదో తరగతి ఫలితాల్లో గీతాంజలి విద్యానికేతన్‌కు చెందిన ఎం. అభిరామ్ చరణ్‌తేజ్ అనే విద్యార్థి ఏకంగా 565మార్కులు సాధించి జిల్లాలో టాప్ టెన్ ర్యాంకర్లలో ఒకనిగా రికార్డు సృష్టించాడు. అతనితో పాటు పరిక్ష రాసిన మరో పది మంది విద్యార్థులు సైతం ఉత్తమ మార్కులతో వందకు వంద శాతం ఫలితాలు సాధించి గీతాంజలి కీర్తి పతాకాన్ని జిల్లా అవనికపై సగర్వంగా రెపరెపలాడిరచారు. అంతే ఇక గీతాంజలి ప్రభంజనం ఏటికేడు పెరుగుతూ వచ్చింది. ప్రతీ ఏడాదీ ఇక్కడ చదివిన విద్యార్థులకు ర్యాంకుల పంట పండిరది. ఫలితంగా జిల్లాలో గీతాంజలి పేరు మార్మోగిపోయింది.

## సైన్స్‌లో గీతాంజలి ఓ బ్రాండ్..

'ప్రపంచాన్ని మార్చాలన్నా, పేదరికాన్ని జయించాలన్నా అందుకు శక్తివంతమైన ఆయుధం చదువొక్కటే..'ఈ మార్గంలోనే విలువలతో కూడిన విద్యను అమలుచేస్తూ గీతాంజలి తన జైత్రయాత్రను కొనసాగించింది. విద్యాలయం స్థాపించిన రెండో ఏడాదిలోనే జిల్లాలో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో గీతాంజలి విద్యార్థి ఎం. శ్రీ నగేశ్ రూపొందించిన హైడ్రాలిక్ క్రేన్ సైన్స్ ప్రయోగం ఏకంగా జిల్లాలో అత్యుత్తమ ప్రయోగంగా జిల్లా అధికారులు ఖరారుచేశారు. అంతేకాదు ఈ ప్రయోగాన్ని ఉమ్మడి ఏపీ రాష్ట్ర స్థాయిలో పోటీకి పంపారు. అక్కడ కూడా శాస్త్రవేత్తలను సైతం అబ్బురపరిచిన గీతాంజలి చిన్నారి ప్రయోగం రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. రాష్ట్ర అధికారులు కూడా జాతీయ స్థాయిలో జరిగే సైన్స్ పోటీలకు ఇదే ప్రయోగాన్ని పంపడంతో జాతీయ స్థాయిలోనూ గీతాంజలి విద్యార్థి సైన్స్ ప్రయోగం అందరి మన్ననలు అందుకుని టాప్ ప్లేస్‌లో నిలిచింది. విద్యుత్‌తో సంబంధంలేకుండా కేవలం నీటి ఒత్తిడి(వాటర్ ఫోర్స్)తో క్రేన్‌ను పనిచేయించవచ్చని నిరూపించిన ప్రయోగం అది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే అధికంగా గ్రానైట్ పరిశ్రమలు ఉన్న ఖమ్మం జిల్లాలో అనేక మంది గ్రానైట్ క్వారీ నిర్వాహకులు గీతాంజలి విద్యార్థి చేసిన క్రేన్ పరికరాన్ని స్వయంగా వీక్షించేందుకు గాను ఒక కార్యక్రమం నిర్వహించడం కొసమెరుపు. విద్యార్థి ప్రయోగానికి అవాక్కయిన గ్రానైట్ యజమానులు గీతాంజలి విద్యానికేతన్‌లో విద్యాబోధనకు ముగ్ధులయ్యారంటే అతిశయోక్తి కాదు. అనంతరం అనేక రకాల సైన్స్ ప్రయోగాలకు పెద్దపీట వేస్తూ గీతాంజలి లో దోమల నివారణకు ఎలాంటి హానికరమైన రసాయనాలు వాడకుండా మస్కిటో రిపిల్లర్‌ను రూపొందించి కేవలం కిరోసిన్, కర్పూరంతో లిక్విడ్ తయారుచేసిన ప్రయోగానికి ఉమ్మడి ఏపీలో అవార్డు దక్కించుకున్నారు. సైన్స్ ప్రయోగాల్లో మేటిగా పాఠశాల కీర్తి ప్రతిష్టలు దేశ స్థాయిలోనే గుర్తింపు పొందేలా చేశారు. సోలార్ సైన్స్ ఎక్స్‌పో ద్వారా రేడియో, పడవ, సోలార్ పవర్ ప్లాంట్ తదితర 25రకాల ప్రాజెక్టులు తయారు చేసి అబ్బురపరిచారు. ఈ క్రమంలోనే పాఠశాలకు సైన్స్ ప్రయోగాల పట్ల మంచి పేరు రావడంతో ప్రపంచ సైన్స్ సదస్సులో సుమారు 200దేశాలు పాల్గొన్న అతిపెద్ద ఈవెంట్‌లో గీతాంజలి ప్రతినిధిగా పాల్గొనే అవకాశం దక్కించుకున్న టి.అఖిల్, సీహెచ్ అశ్వంత్, ఎస్ కే. నయీమ్ అనే విద్యార్థులు పర్యావరణ మార్పులు అనే అంశంపై తమ ప్రయోగాలను ప్రదర్శించారు. ఇదే పాఠశాల విద్యార్థి టి.అరుణ్ 1998,99 సంవత్సరాలలో సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొని తన ప్రయోగాలతో నిర్వాహకులతో పాటు వేలాది మంది విద్యార్థుల మనసు గెలుచుకున్నారు.

## విలువల్లో ఎవరెస్ట్ శిఖరమంత..

గీతాంజలి విద్యానికేత్ ను స్థాపించిన టీవీ అప్పారావు, ఆయన సతీమణి పద్మ, ఆయన తనయులు అఖిల్, అరుణ్ సారధ్యంలో తిరుగులేని జైత్రయాత్రను కొనసాగిస్తూ, ఫలితాల్లో ప్రభంజనం సృష్టిస్తోంది. అమ్మ ఒడిలాంటి స్వచ్ఛమైన ప్రేమను పంచే విజ్ఞాన శిఖరం లా వెలుగొందుతున్న గీతాంజలి విద్యానికేతన్, హైస్కూల్ తన ప్రస్థానాన్ని రెండు దశాబ్దాలుగా అధ్వితీయంగా కొనసాగిస్తోంది. అందుకే అనేక మంది ప్రముఖులు తమ పిల్లలను ఇక్కడ చదివిస్తూ ఉంటారు. తమ బిడ్డల బంగారు భవిష్యత్తుకు, సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుడతారు. భావిభారత ఉత్తమ పౌరులను తయారు చేసే కర్మాగారంలా గీతాంజలి విద్యానికేతన్ శ్రీనివాస నగర్‌లోని ఇరవై ఏండ్లుగా అద్భుతమైన ఫలితాలు సాధిస్తోంది.

## విద్యార్థుల కలల సౌధం గీతాంజలి:

### టీవీ అప్పారావు (ఫౌండర్, చైర్మన్)



**విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీస్తేనే వారిలోని ప్రతిభకు మెరుగులు దిద్దినవాళ్లం అవుతాము. చిన్నారుల్లోని ప్రతీ చిన్న టాలెంట్‌ను కూడా నిర్లక్ష్యం చేయొద్దు. చదువొక్కటే ముఖ్యం కాదు. చదువుతో పాటు సామాజిక పరిస్థితులు, సమాజ పోకడలు, సైన్స్ అన్నింటా విద్యార్థులకు అవగాహన కల్పించాలి. ప్రయోగాలకు పెద్ద పీట వేయాలి. అప్పుడే విద్యార్థులు తాము సొంతంగా ఆలోచించ గలుగుతారు. విద్యార్థులకు స్వేచ్ఛనిచ్చి ఫీల్డ్ ట్రిప్, ఎడ్యుకేషన్ ట్రిప్, సైన్స్ ఎక్స్‌పోలు నిర్వహించాలి. అప్పుడే అనుకున్న లక్ష్యాలు సాధించగలుగుతాం. గీతాంజలి విద్యానికేతన్ ప్రస్థానాన్ని ఒక సారి గమనిస్తే దేశ విదేశాల్లో ఎల్లల్లేకుండా ప్రపంచ మంతా తమ విద్యార్థులను ఉత్తమ ఉద్యోగులుగా సాంకేతిక ప్రపంచానికి సరికొత్త పరిచయం చేయగలిగాం.**

# బీఆర్ఎస్‌కు ఎన్నికల భయం పట్టుకుంది

### అభివృద్ధి చేసి ఉంటే ప్రాధేయపడే అవకాశం ఉండేది కాదు గా

### ఇప్పటికైనా హామీలపై దృష్టి పెట్టండి

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



బీఆర్ ఎస్ కు ఎన్నికల భయం పట్టుకుందని హామీలు అమలు చేసి ఉంటే ఇంత ప్రాధేయ పడే అవకాశం ఉండేది కాదు గా అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఎద్దేవా చేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల పథకాలతో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు నిద్ర పట్టడం లేదని విమర్శించారు. ప్రజలు తొమ్మిధి ఏండ్లు గా బిఆర్ఎస్ కు అవకాశం ఇచ్చారని ఇచిన్న ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని కాంగ్రెస్ ప్రకటించిన ప్రతి డిక్లరేషన్ ను ఖచ్చితంగా అమలు చేస్తుందని తెలిపారు. అనంతరం టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు,నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. బి ఆర్ ఎస్ తొమ్మిదిన్నర ఏండ్ల కాలంలో ఏ ఒక్క వర్గం వారు కూడా సంతోషంగా లేరని అన్నారు. అన్ని రంగాల ఉద్యోగులు రోడ్డు కు ఎక్కాల్సిన పరిస్థితి దాపురించిందని ఎద్దేవా చేశారు. కాంట్రాక్టర్ లకు కూడా చేసిన పనులకు డబ్బులు రాక వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. కులాల పేరుతో మతాల పేరుతో రాజకీయం చేస్తూ తొమ్మిదిన్నర ఏండ్లు కాలం ఏళ్ళదిసారని విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు గుర్తు చేసుకొని వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పాలేరు పిసిసి సభ్యులు రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ..ప్రజాదరణ తట్టుకోలేక కాంగ్రెస్ పై విషం చిమ్మే ప్రయత్నాలు మానుకోవాలని ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు మోక్కా శేఖర్ గౌడ్, జిల్లా మైనారిటీ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు, జిల్లా కిసాన్ నాయకులు కొంటేముక్కల నాగేశ్రరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి,ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, నగర మైనారిటీ అద్యక్షులు అబ్బాస్ భాయ్, రియాజ్ పాల్గొన్నారు.

---

## పంచాయతీరాజ్ టెక్నికల్ సిబ్బందికి

# పే స్కేల్, ఉద్యోగ భద్రత కల్పించాలి

### జే ఏ సి ఛైర్మెన్, అఫ్జల్ హాసన్

ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్



పంచాయతీ రాజ్ శాఖలోని టెక్నికల్ వ్యవస్థలో 13 సంవత్సరాలుగా పనిచేస్తున్న సిబ్బందికి జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని శనివారం గౌరవ జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ను టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు, జే ఏ సి ఛైర్మెన్ అఫ్జల్ హాసన్ ఆధ్వర్యంలో పంచాయితీ రాజ్ టెక్నికల్ సిబ్బంది వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు పంచాయతీ రాజ్ శాఖ టెక్నికల్ వ్యవస్థలో 13 సంవత్సరాలుగా పనిచేస్తున్న 33 మంది జిల్లా ప్రాజెక్టు మేనేజర్లకు, గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న 1619 మంది ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 2014-15 సంవత్సరం కాలంలో గ్రామ పంచాయతీలను శక్తివంతంగా తయారు చేసేందుకు పారదర్శకతను, జవాబు దారితనాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం ఈ - పంచాయతీ అనే కార్యక్రమాన్ని రూపొందించిందని ఇంటర్నెట్ ఆధారంగా గ్రామ పంచాయతీలలో ప్రజలకు అందిస్తున్న అన్ని రకాల సేవలను కంప్యూటరీకరించుటకు ప్రభుత్వం తమను నియమించుకుందని అన్నారు.

ప్రతి క్లస్టర్ గ్రామ పంచాయతీ స్థాయిలో ఒక పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ను ప్రభుత్వం నియమించడం జరిగిందన్నారు.ఇప్పటి వరకు తమ ద్వారా గ్రామ పంచాయతీలలోని అన్ని రకాల సేవలను,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను కంప్యూటర్ లో నమోదు చేయుట జరిగిందని తెలిపారు.ఒక్కో పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ 8 నుండి 10 పంచాయతీ పనులను కంప్యూటర్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.తమ ద్వారా పల్లె ప్రగతి,హరితహారం,జనన బిమరణ ధ్రువీకరణ,భవన నిర్మాణ,ఆస్తి మార్పిడి, వ్యాపార లైసెన్సులు, ఆసరా ఫంక్షన్లో నమోదు, ఎస్సీ,ఎస్టీ,బీసీ మరియు మైనార్టీ కార్పొరేషన్ లోన్లు దళిత బంధు,బీసీ బందు, గృహలక్ష్మి,అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల పనులు,ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల విధులు తమ ద్వారా జరిగాయని తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లు జిల్లా స్థాయిలో పనిచేస్తున్న మేనేజర్లకు పే స్కేలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. మహిళా ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలి. ఉద్యోగులందరికీ ఆరోగ్య భీమా కల్పించి ఆరోగ్య భద్రత కార్డులను ఇవ్వాలన్నారు. తమలో ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్ని వసతులను తమకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు శనివారం జిల్లా కలెక్టర్ కి మరియు అడిషనల్ కలెక్టర్ కి కి తాము వినతిపత్రం అందించామని, ఒక వారం రోజుల్లో సమస్యను పరిష్కరించాలని లేనియెడల జేఏసీ ఆధ్వర్యంలో సమ్మెకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ అధ్యక్షులు అఫ్జల్ హాసన్, టీఎన్జీఓస్ నాయకులు మరియు జిల్లా ఈ పంచాయితీ టెక్నికల్ వింగ్ బాధ్యులు పాల్గొన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ చీఫ్ సెక్రటరీ కి వారి సమస్యలు , డిమాండ్ లు తెలియజేస్తామని తెలిపారు.

---



# అన్నదానం ఎంతో గొప్పది - ఎస్ఐ

### మహిళలకు బహుమతులు అందించిన ఎస్సై, జర్నలిస్టులు

కర్నాటి భాస్కర్, కెరటం న్యూస్ ప్రతినిధి



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపంలో కారేపల్లి ఎస్సై, మండల జర్నలిస్టులు గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. కారేపల్లి మండల పరిధిలోని వెంకట్యా తండ గ్రామంలో రెండో వార్డులో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్స వాలో భాగంగా వార్డు మెంబర్ బాలునాయక్ ఆధ్వర్యంలో నిత్య అన్నదానం ఏర్పాటు చేశారు. నిత్య అన్నదానంలో భాగంగా ఐదవ రోజు బానోతు హనుమ, నిర్మల (ఉత్తమ ఉపాధ్యాయుడు) దంప తులు, తిరుమల సింగ్ (జ్యువెలరీ షాప్) దంపతులు ఆధ్వర్యంలో గణేశునికి ప్రత్యేక పూజలు చేసి అన్నదానం ఏర్పాటు చేశారు.. అన్నదానం ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుడు హనుమ - నిర్మల దంపతులను, తిరుమల సింగ్ దంపతులను రెండో వార్డు ప్రజలు కృతజ్ఞ తలు తెలిపారు. అన్నదానం అనంతరం మహిళలకు బహుమతులను కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు, మండల జర్నలిస్టులు దమ్మలపాటి కృష్ణ, పాలిక శ్రీనివాస్, జిట్టబోయిన శ్రీనివాస్, బాలు నాయక్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ.. అన్ని దానాలలో అన్నదానం ఎంతో గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జర్పుల లాలు నాయక్,భుక్య రామ్ సింగ్ , గుగులోతు పర్షియా, బానోతు సెట్ రామ్, భావుసింగ్, భిచ్చు, యువ నాయకులు ప్రేమ్ కుమార్, జగన్ నాయక్, హేమంత్, అఖిల్, ఉదయ్, కుటుంబరావు, కమిటీ సభ్యులు విష్ణు,రాకేష్, హర్ష, ఇంద్రజిత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

---



# పూజలు నిర్వహించిన మదన్ లాల్

వనం నాగయ్య, కెరటం న్యూస్

వైరా మునిసిపాలిటీ పరిధిలో 9 వార్డు లో లీలా సుందరయ్య నగర్ఏర్పాటు చేసిన శ్రీ సాయి గజానన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాన్ని శనివారం వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసన సభ్యులు బాణోత్ మదన్ లాల్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా మండల బీఆర్ యస్ అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు,తాండ్ర శ్రీనివాస్ రావు, తాండ్ర అమిన్,తాండ్ర వాసు,కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని ప్రసాద్,సాదం రామారావు,భట్ట భద్రయ్య,మిద్దె సుబ్బారావు, పొన్నం ప్రసాద్, మేదురి రామారావు,మేదరమెట్ల రాము,దేవ రాజు, దోంతేబోయన వెంకటేశ్వర్లు, పాశం రవి, సరిపుడి రాము, నల్లజాల రాంబాబు,అదురి ప్రేమ్ కుమార్, బత్తుల,మాచర్ల శంకర్, నరసిం హారావు, వేల్పుల నారాయణ, పాశం హరి, తాతా రమేష్ పాల్గొన్నారు.